# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ లిమిటెడ్

# (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)



## చాణక్య ఔత్సాహిక లఘు పారిశ్రామికవేత్తల పథకం – స్వయం ఉపాధి

**Chanakya Scheme for Micro Entrepreneurship – Swayam Upadhi (CS-MESU)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ (ABC) లిమిటెడ్ 2016-17 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని బ్రాహ్మణ సామాజిక వర్గం వారిని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహించడానికై "చాణక్య ఔత్సాహిక లఘు పారిశ్రామికవేత్తల పథకం– స్వయం ఉపాధి" (CS-MESU) ను ప్రవేశపెడుతున్నది. ఈ పథకం క్రింద సరిక్రొత్తగా లఘు పరిశ్రమలను నెలకొల్పడానికి గాని, లేదా ఇప్పటికే వున్న లఘు పరిశ్రమను విస్తరింపజేయడానికి గాని దాని ప్రాజెక్టు వ్యయం ప్రాతిపదికమీద రాయితీని ఇస్తారు.

**ఆశయం**

ఆంధ్రప్రదేశ్ లో వివిధరంగాలలో సరిక్రొత్తగా లఘుపరిశ్రమలను నెలకొల్పడానికి లేదా ఇప్పటికే వున్న లఘు పరిశ్రమలను విస్తరించటానికి బ్రాహ్మణులను ప్రోత్సాహించటం.

**పరిధి**

దిగువ వివరించిన విధంగా సరిక్రొత్త లఘు పరిశ్రమలను నెలకొల్పడానికి లేదా ఇప్పటికే వున్న లఘు పరిశ్రమలను విస్తరించటానికి ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఔత్సాహిక బ్రాహ్మణులకు ఈ పథకం వర్తిస్తుంది.

| | **చాణక్య అంత్యోదయ** | **చాణక్య అభ్యుదయ** | **చాణక్య అభివృద్ధి** |
|---|---|---|---|
| ప్రాజెక్టు వ్యయం | రూ.1.5 లక్షల వరకు | రూ. 1.6 లక్షల నుండి రూ. 3.0 లక్షల వరకు | రూ. 3.1 లక్షల నుండి రూ.10.0 లక్షల వరకు |
| రాయితీ (ప్రాజెక్టు వ్యయంలో %) | 80% | 60% | 40% - గరిష్ఠంగా రూ.2 లక్షల వరకు |
| బ్యాంకు ఋణం | రాయితీ పోను ప్రాజెక్టు వ్యయం | | |

**అర్హతలు**

- దరఖాస్తుదారుడు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవాడై వుండాలి.
- దరఖాస్తుదారుని కుటుంబ వార్షిక ఆదాయం క్రింది పరిమితిని మించరాదు:
    - చాణక్య అంత్యోదయకు - రూ. 1 లక్ష
    - చాణక్య అభ్యుదయకు - రూ. 2 లక్షలు
    - చాణక్య అభివృద్ధికి - రూ. 3 లక్షలు
- దరఖాస్తుదారుడు ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాలలోని ఏ జిల్లాలసైనా నివాసియై వుండాలి.
- క్రిందివారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది:
    - మొదటిసారిగా ఆర్థిక మద్దతు పథకాలను వినియోగించుకుంటున్న దరఖాస్తుదారులు
    - మహిళా దరఖాస్తుదారులు
- ప్రతిపాదిత యూనిట్ ను ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే నెలకొల్పాలి.
- దరఖాస్తుదారుడు చేపట్టదలచిన కార్యపథకం సాంకేతికంగా అనువైనదీ, ఆర్థికంగా ఆచరణ సాధ్యమైనదీ అయి వుండాలి. దాని ఔచిత్యాన్ని బట్టి కార్పొరేషన్ పరిశీలిస్తుంది.
- 2015-16 సంవత్సరంలో ఎలాంటి బిజినెస్ కార్యపధకానికైనా చాణక్య పథకం క్రింద కార్పొరేషన్ నుంచి ఏదైనా ఆర్థిక సహాయాన్ని (రాయితీ) వినియోగించుకున్న లబ్దిదారులు ప్రస్తుత పథకంలో అర్హులు కారు.
- రేషన్ కార్డులో పేర్కొనబడిన మొత్తం కుటుంబానికి ఒక్కసారి మాత్రమే రాయితీ (subsidy) మంజూరు చేయబడుతుంది.
- ABC లిమిటెడ్ నుంచి రాయితీ (subsidy) వాడుకునే దరఖాస్తుదారుడు తదుపరి ఐదు సంవత్సరాల వరకు ఇటువంటి మరియే పథకాలకు అర్హుడు కాడు.

**దరఖాస్తు ప్రక్రియ**

- అర్హులైన అభ్యర్థులు నిర్ణీతనమూనాలో తమ దరఖాస్తును ఆన్ లైన్ లో పూరించి సమర్పించాలి (www.andhrabrahmin.ap.gov.in) (ఏదైనా ఇబ్బంది వుంటే టోల్ ఫ్రీ నం. 1800 102 3579 లో సంప్రదించవచ్చు)
- దరఖాస్తుదారులు ఈ క్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్టంగా 150 kb సైజులో pdf ఫార్మాట్ లో) అప్ లోడ్ చేయాలి.

1. దరఖాస్తుదారుని ఆధార్ కార్డు
2. అర్హత గల అధికారి జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం మరియు ఆదాయ ధృవీకరణ పత్రం లేదా దరఖాస్తుదారుని పేరుమీద  మీ-సేవ జారీ చేసిన సమీకృత ధృవపత్రం (కులం / ఆదాయం / నివాసం / పుట్టిన తేదీ) ఒకే pdf ఫైలులో
3. దరఖాస్తుదారుని అత్యున్నత విద్యార్హత ధృవపత్రం
4. దరఖాస్తుదారుని సంక్షిప్త పరిచయం (Profile), ప్రాజెక్టు పరిధి మరియు వ్యయం, ఆశిస్తున్న రాబడి, లాభాలు వంటి సంక్షిప్త వివరణాత్మక నివేదిక.
5. అందుబాటులో వుంటే పథకం మార్గదర్శకాలకు అనుగుణంగా ఋణం మంజూరుకు బ్యాంకు వారు ఇచ్చిన సమ్మతి లేఖ
6. పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ (jpeg ఫార్మాట్ లో)

**ఎంపిక విధానం (దరఖాస్తుదారుని వద్ద బ్యాంకు వారి సమ్మతి లేఖ వుంటే)**

- రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ (SLSC) పరిశీలించి దరఖాస్తుదారులను ఎంపిక చేస్తుంది.
- ABC సంస్థ వివరాలను నిధులు సమకూర్చే బ్యాంకుకు, లబ్దిదారుడికి విడుదల చేస్తుంది.
- సంబంధిత బ్యాంకు ఎంపికైన అభ్యర్ధికి ఋణం మంజూరు చేసి, అతని పేరుమీద బ్యాంకు ఋణం ఖాతాను, నాన్-ఆపరేటివ్ పొదుపు ఖాతాను తెరచి IFSC కోడ్ తో పాటు ఆ రెండు ఖాతాల వివరాలను ABC సంస్థకు తెలియజేస్తుంది.
- ABC సంస్థ అర్హత గల రాయితీని నేరుగా లబ్దిదారుడి నాన్-ఆపరేటివ్ పొదుపు ఖాతాకు ఆన్ లైన్ బదిలీ ద్వారా క్రెడిట్ చేస్తుంది.
- సంబంధిత బ్యాంకు మొత్తం సొమ్ము (ఋణం మరియు రాయితీ) నుండి సరఫరాదారులకు ఇవ్వవలసిన సొమ్మును డిమాండ్ డ్రాఫ్ట్ / ఆన్ లైన్ బదిలీ ద్వారా విడుదల చేసి వినియోగ ధృవపత్రాన్ని (utilisation certificate) ABC సంస్థకు సమర్పిస్తుంది.
- సంబంధిత MPDO / మునిసిపల్ కమిషనర్ తనిఖీ నిర్వహించి క్షేత్రస్థాయి నివేదికను ABC సంస్థకు పంపుతారు.
- క్షేత్రస్థాయిలో రాయితీ సరిగా వినియోగమయ్యేలా చూసేందుకైABC సంస్థ కొన్ని క్షేత్ర స్థాయి యూనిట్ లను అనియత ప్రాతిపదిక (random basis) పై తనిఖీ చేస్తుంది.
- అర్హతలో / ఎంపిక విధానంలో మినహాయింపులు ఇచ్చే అధికారం రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీకి ఇవ్వటమైంది.

**ఎంపిక విధానం (దరఖాస్తుదారుని వద్ద బ్యాంకు వారి సమ్మతి లేఖ లేని పక్షంలో)**

- ABC సంస్థ జిల్లావారీ లక్ష్యాలను నిర్దేశించి SLSC కి, జిల్లా కలెక్టర్లకు కమ్యూనికేట్ చేస్తుంది.
- దరఖాస్తులను వివరణాత్మక నివేదికలతో బాటు కార్పొరేషన్ సంబంధిత జిల్లా కలెక్టర్లకు పంపిస్తుంది.
- జిల్లా కలెక్టర్లు దరఖాస్తులను ఆయా MPDO / మునిసిపల్ కమిషనర్ లకు పంపి సంబంధిత బ్యాంకుతో కూడిన ఎంపిక కమిటీ అభ్యర్థులను ఎంపిక చేయటంలో సమన్వయం చేస్తారు.
- ఎంపిక కమీటీ ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేసి ఋణం మంజూరు కోసం వారిని సంబంధిత బ్యాంకుకు కేటాయిస్తుంది.
- MPDO / మునిసిపల్ కమిషనర్లు ఎంపికైన అభ్యర్థులకు సంబంధించిన ప్రొసీడింగ్సును సంబంధిత బ్యాంకులకు విడుదల చేస్తూ దాని ప్రతులను అభ్యర్థికి, ABC సంస్థకు పంపుతారు.
- ఎంపికైన అభ్యర్థులకు సంబంధిత బ్యాంకు ఋణం మంజూరు చేసి వారి పేరుమీద బ్యాంకు ఋణం ఖాతాను, నాన్-ఆపరేటివ్ పొదుపు ఖాతాను తెరచి IFSC తో బాటు ఆ రెండు ఖాతాల వివరాలను ABC సంస్థకు తెలియజేస్తుంది.
- అర్హత గల రాయితీని ABC సంస్థ నేరుగా లబ్దిదారుడి నాన్-ఆపరేటివ్ పొదుపు ఖాతాకు ఆన్ లైన్ బదిలీ ద్వారా క్రెడిట్ చేస్తుంది.
- సంబంధిత బ్యాంకు మొత్తం సొమ్ము (ఋణం మరియు రాయితీ) నుండి సరఫరాదారులకు ఇవ్వవలసిన సొమ్మును డిమాండ్ డ్రాఫ్ట్ / ఆన్ లైన్ బదిలీ ద్వారా విడుదల చేసి వినియోగ ధృవపత్రాన్ని (utilisation certificate) ABC సంస్థకు సమర్పిస్తుంది.
- యూనిట్ల స్థాపనను MPDO / మునిసిపల్ కమిషనర్ పర్యవేక్షిస్తూ పూర్తిస్థాయిలో సకాలంలో గ్రౌండింగ్ ప్రక్రియ జరిగేలా చూసి ABC సంస్థకు గ్రౌండింగ్ నివేదికను పంపిస్తారు.
- క్షేత్రస్థాయిలో రాయితీ సరిగా వినియోగమయ్యేలా చూసేందుకైABC సంస్థ కొన్ని క్షేత్ర స్థాయి యూనిట్ లను అనియత ప్రాతిపదిక (random basis) పై తనిఖీ చేస్తుంది.
- అర్హతలో / ఎంపిక విధానంలో మినహాయింపులు ఇచ్చే అధికారం రాష్ట్రస్థాయి కమిటీకి ఇవ్వటమైంది.